ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -62 పేజీలు - 08 వెల - 06/-
శనివారం 14 జూన్ 2025

# బ్లాక్ బాక్స్ లభ్యం



## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..?
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



**అహ్మదాబాద్,జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్ ) :** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. మిగతాది 2లో...



## ఇంటింటికీ 'తొలి అడుగు' విజయయాత్ర

### హామీల అమలును ప్రజలకు వివరించండి

**- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం**

**అమరావతి:** ఏడాది పాలనలో సాధించిన విజయాలపై ప్రజల్లోకి చేరవేయాలని పార్టీ శ్రేణు లకు చంద్రబాబుసూచించారు. 23 నుంచి పార్టీ నేత లు ప్రజల్లోకి వెళ్లి.. అమలు చేసిన ప్రతి హామీని వివరిం చాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. మిగతాది 2లో...

## కొమ్మినేనికి బెయిల్.. చంద్రబాబుకు చెంపపెట్టు

- మహిళల ముసుగుతో సాక్షి కార్యాలయాలపై దాడులు
- వైకాపా అధినేత జగన్ ఘాటు వ్యాఖ్యలు



**అమరావతి,జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్ ) :** నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న.. ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు కెఎస్ఆర్ ను వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు..తీవ్ర భంగకర మని కోర్టు చెప్పడం ముదాహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయనిమిగతా 2లో...



## కొమ్మినేనికి సుప్రీంలో ఊరట

- బెయిల్ మంజూరు చేసిన ధర్మాసనం
- మరోమారు ఇలాంటి చర్చలు చేయరాదని హెచ్చరిక

**న్యూఢిల్లీజూన్ 13 (రిపబ్లిక్ న్యూస్ ) :** అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కోర్టులో మిగతా 2లో...

## ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

- మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం



**పటాన్‌చెరు,జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్ ) :** ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ- సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. మిగతాది 2లో...



## కూటమి కుట్రలను గుర్తు పెట్టుకుంటాం

- అక్రమ కేసులపై పోరాటంలో లీగల్ సెల్ పనితీరు భేష్
- వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సులో అంబటి రాంబాబు

## తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

- అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలి
- వైకాపా నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక

**విజయవాడ,జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్ ) :** తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తెల్చి మిగతాది 2లో...



## తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

- నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని
- దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు
- అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని
- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్టణం,జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్ ) :** చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపించుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు.






# పనివేళల్లో మూతపడ్డ దుకాణాలు

## అది అడిగేదెవరు ... అవి ఆపేదెవరు

**జిల్లాలో ప్రజా పంపిణీ తూకాలలో భారీ అక్రమాలు / అధికారుల నిర్లక్ష్యానికే డీలర్ల జేబులు నిండుతున్నాయ్**

చౌక ధాన్య డిపోలకు బోర్డులు తప్పనిసరిగా ఉండాలి పట్టణంలో కొన్నిచోట్ల ఆ బోర్డులు కనిపించడం లేదు. సమయానికి పంపిణీ చేయకుండా దుకాణాలు మూతపడ్డాయి.కార్డుదారులు బయోమెట్రిక్ వినియోగంలో ఇబ్బందులు పడుతున్నారు బయోమెట్రిక్ ఉపయోగించే క్రమంలో సర్వర్ సమస్య అధికమౌతోంది. అయితే బయోమెట్రిక్ లేకుండా వీఆర్వోలు అనుమతితో డీలర్లు బియ్యాన్ని పంపిణీ చేయవచ్చు. ప్రజా పంపిణీ తూకాలలో అక్రమాలు జరుగుతున్నా జిల్లా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు డీలర్లు నిర్వహించే దుకాణాలకు తప్పనిసరిగా బోర్డులు నిర్వహించాలి. దుకాణాల బోర్డులు అనంతపురం నగరంలో అనేక చోట్ల కనిపించడం లేదు. అందులో భాగంగా చౌక ధాన్యం డిపో ను నిర్వహించే డీలర్లు ప్రతి నెల 1వ తారీకు నుంచి 15 తారీకు వరకు రేషన్ దుకాణం నిర్వహించాలి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు చౌక ధాన్య దుకాణం తెరిచి ఉంచాలి. ఇవేవీ నగరంలో కనిపించడం లేదు.జిల్లా ప్రధాన కేంద్రంలోనే పరిస్థితుల ఇలా ఉంటే మారుమూర్ల గ్రామాల్లో దుకాణాల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు.జిల్లా వ్యాప్తంగా 1645 చౌక ధాన్యపు దుకాణాలు ఉన్నాయి. రేషన్ డీలర్లు దుకాణాలను సకాలంలో తెరవక పోగా షాపులకు బోర్డులను నిర్వహించకుండా పని వేళల్లో ప్రజా పంపిణీ బియ్యాన్ని ప్రజలకు అందించకుండా డీలర్ షాపు యజమానులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు.నగరంలోని సాయి నగర్ జీరో క్రాస్ పెట్రోల్ బంక్ వీధిలోనున్న రేషన్ దుకాణం ప్రత్యక్ష సాక్ష్యం. తక్కువ తూకంతో పంపిణీ చేస్తున్నా డీలర్లు జేబులు నింపుకుంటున్నా వారిపై జిల్లా సివిల్ సప్లై అధికారులు చర్యలు చేపట్టడం లేదు.




**అనంతపురం ప్రతినిధి జూన్ 12 ( రిపబ్లిక్ న్యూస్ )**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాల మేరకు ఎండియు వాహనాల బంద్ తో ప్రజలు ప్రజా పంపిణీ బియ్యాన్ని తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయంలో 405ఎం డి యు వాహనాల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దే బియ్యం. పంపిణీ చేసేవారు. అయితే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఇవ్వాల్సిన చౌక ధాన్యాన్ని డీలర్లు సమయానికి చౌక ధాన్య దుకాణాలను సరిగా తెరవడం లేదని. ఒకవేళ తెరిచిన కొద్దిసేపు మాత్రమే ఉంచుతున్నారు. పన్నివేలల్లో దుకాణాలు మూతపడ్డాయి . ఉమా నగర్ లో ఉన్న రేషన్ దుకాణం, ఈ దుకాణానికి బోర్డు లేదు. సాయి నగర్ జీరో క్రాస్ లో మేడ పెట్రోల్ బంక్ వీధిలో వున్న రేషన్ దుకాణానికి బోర్డు లేదు. సున్నపు గేరులో ఉన్న రేషన్ దుకాణం , చెరువు కట్ట దగ్గర ఉన్న రేషన్ దుకాణం , సాయి నగర్ 2వ క్రాస్ లో ఉన్న రెండు దుకాణాలు, మూతపడ్డాయి.





## డి ఎస్ ఓ ని చరవాణిలో వివరణ కోరగా ..

ఎక్కడ ఏ పరిధిలో ఏ షాపులకు బోర్డులు లేవో చెప్పగలిగితే వెరిఫై చేసి ఒకరికి భయం పెడితే మిగతా వాళ్ళు బోర్డులు పెడతారనీ, తానే స్వయంగా వెళ్లి చూస్తున్నానని లేనిపక్షంలో ఏ ఎస్ ఓ లను పంపిస్తున్నానని డీఎస్ఓ అన్నారు. కొన్ని చెక్ చేసి అనంతపురంలో రెండు మూడు కేసులు పెట్టామని, ఇంకా వీటిని హైలెట్ చేశామనుకో డిస్ట్రిబ్యూషన్ లో పెడతామంటే మిగతా వాళ్ళు అలర్ట్ అయితారన్నారు. శుక్రవారం నాటికి 90 శాతం డిస్ట్రిబ్యూషన్ కంప్లీట్ అయిందనీ, 88, 86, 87 అయ్యే డిస్ట్రిబ్యూషన్ 15 దాటకముందే 90 శాతం దాటిందని డిస్ట్రిబ్యూషన్ బాగా జరిగిందన్నారు బండ్లు లేకుంటేనే డిస్ట్రిబ్యూషన్ బాగా జరుగుతుందని డీఎస్ఓ తెలిపారు. ఎక్కడ ఏమి సమస్య వచ్చినా ఏఎస్ఓ డీటీసిలు నాకు తెలియజేస్తారన్నారు. తెలియజేసిన వెంటనే వీసీని తీసుకుని డిస్ట్రిబ్యూషన్ పర్సంటేజీ దాటాలన్నారు. బయోమెట్రిక్ సమస్యని విఆర్వో తో చర్చించి డీలర్లు నేరుగా బియ్యం పంపిణీ చేయవచ్చన్నారు. డిస్ట్రిబ్యూషన్ పెంచాలని 87, 86, శాతం డే బై డే ఎన్ఐసి వాళ్ళతో కోఆర్డినేషన్ చేసుకుంటూ టెక్నికల్ రెక్టిఫై చేసి సమస్య లేకుండా చూస్తామనీ రిపబ్లిక్ న్యూస్ కి చరవాణిలో డీఎస్ఓ తెలిపారు.







# పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు మొదలు పెట్టండి

**జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**

**హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పండమేరు బ్రిడ్జి నిర్మించాలన్న సునీత**

**సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు**



**అనంతపురం ప్రతినిధి ,జూన్ 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :**రాప్తాడు నియోజకవర్గంలో కీలకంగా ఉన్న అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మంత్రితో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం పెండింగ్ లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం 17 కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు.గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని వెంటనే అధికారులకు ఇందుకు సంబంధించిన ఆదేశాలిస్తామన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.



# తల్లికి వందనం పథకంపై అధికారులతో సమావేశం

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**అనంతపురం ప్రతినిధి జూన్ 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
తల్లికి వందనం పథకంపై అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశంనిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన "తల్లికి వందనం" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. తల్లికి వందనం పథకం నిధులు విడుదల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకంను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.



# సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**

**సాక్షి కార్యాలయాలపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి**

**రాష్ట్రంలో ఏడాదిగా కొనసాగుతున్న నియంత పాలన**

**వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**



**అనంతపురం ప్రతినిధి జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్ ) :**
సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకులు వ్యాఖ్యలు చేస్తే కొమ్మినేనిపై కేసు ఎలా పెడతారంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమేనని అన్నారు. ఇటీవల డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో సాక్షికి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి ఏ సంబంధం లేకపోయినా.. వాటిని ఆపాదిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి సృష్టించారని పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్, ఆయన సతీమణి భారతిపై కూడా దుష్ప్రచారం చేశారన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించి రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలు పై దాడి చేశారని, తక్షణం వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులతో ఏడాదిగా రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టులో కూటమి ప్రభుత్వం కనీస నిబంధనలు పాటించలేదన్న విషయం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఈ తీర్పు కచ్చితంగా చెంపపెట్టని, కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ముమ్మాటికీ అక్రమ అరెస్టే అని తేలిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న సుప్రీం వ్యాఖ్యలు రాష్ట్రంలో పరిస్థితికి అద్దం పడుతున్నాయని.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
శనివారం 14 జూన్ 2025

# కమ్మ సంఘం చేస్తున్న సేవలు అనిర్వచనీయం.

**ప్రోత్సాహకం చిన్నదా పెద్దదా అనేది పక్కన పెడితే దానిజె ద్వారా కలిగే స్ఫూర్తి వెలకట్టలేనిది.**
**ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం కమ్మ కళ్యాణ మండపం నందు శుక్రవారం నాడు నియోజకవర్గస్థాయిలో ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నియోజకవర్గ టాపర్ గా, మండల టాపర్ మరియు స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు కమ్మ సంఘం ఆధ్వర్యంలో బహుమతుల (ప్రోత్సాహకాల) ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తో కలిసి అందజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ నాడు విద్యావ్యవస్థలో ఎన్నో నూతన విధివిధానాలను తీసుకువస్తూ దేశంలోనే ఉత్తమమైన మార్పు వేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు యువనేత నారా లోకేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు, ఈరోజు గవర్నమెంట్ జిల్లా పరిషత్ స్కూల్లో విద్యను అభ్యసించి ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా రాణిస్తు బహుమతులను అందుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు నా శుభాకాంక్షలు,ఆశీస్సులు ఇటీవల నియోజకవర్గంలో టాపర్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులతో విమాన ప్రయాణం నూతన అనుభూతిని కలిగించడమే గాక అనేకమంది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మీ మేధ శక్తికి పదును పెట్టండి, జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మీ విద్యతోనే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేస్తూ కమ్మ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయం. విద్యార్థినీ విద్యార్థులలో ఈ ప్రోత్సాహకం సరికొత్త నూతన ఉత్సాహానికి నాంది పలుకుతుందని ఈ సందర్భంగా వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కమ్మ సంఘం పాలకవర్గ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధనతో శారీరకంగా మరింత శక్తివంతం...

**పరిశ్రమల్లో "వర్క్ బిఫోర్ యోగ" అమలు చేయండి...యోగ సాధన ప్రయోజనాలను అందరికీ తెలియజేద్దాం...**
**మహిళా పారిశ్రామికవేత్తల యోగ సాధన అభినందనీయం..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)** పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు యోగ సాధన ద్వారా శారీరకంగా మరింత శక్తి లభిస్తుందని పరిశ్రమలలో పనికి ముందు కొంత సమయం యోగాసనాలకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు.
యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శుక్రవారం బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో మహిళా పరిశ్రమికవేత్తలతో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ యోగాసనాలలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరించడం మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా సాధన ద్వారా శరీరానికి మరింత శక్తి చేకూరుతుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా గత 24 రోజులుగా వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేసి వారి ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ మండలాలు పట్టణాలలో శిక్షకులతో యోగాసనాలను సాధన చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ప్రతి రోజు కనీస సమయాన్ని యోగ సాధనకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు చర్యలు తీసుకుని, యోగాను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలన్నారు. రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు యోగాసనాలను ఆచరించడం ఉత్తమ మార్గంగా కార్మికులు ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు. మనసును లగ్నం చేసి యోగా శిక్షకుల సూచన మేరకు ఆసనాలను ఆచరించడం ద్వారా మనసును, శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొని దృఢత్వం పొందేందుకు కార్మిక సోదరసోదరీమణులు కృషిచేయాలన్నారు. ప్రతిఒక్కరూ దిన చర్యలలో యోగా సాధన భాగంగా చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవన శైలిలో మానసిక ఒత్తిడితో పాటు శారీరక శ్రమ ఆధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చు. ఇది పరిశోధనల్లో తేలిందని యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుందన్నారు. రుగ్మతుల నుండి రక్షణ పొంది ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల సాధనే ప్రధానమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం 5 వేల మంది శిక్షకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధం చేసినట్లు వివరించారు. నిత్యం శారీరక శ్రమతో




సతమతమయ్యే కార్మికులకు యోగాసనాలు దివ్య ఔషధం వంటివని, ఆసనాలను ఆచరించి నూతనోత్సాహం పొందడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ తెలిపారు.
కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎలిప్) కార్యదర్శి కె. కనకదుర్గా, ఫెడరేషన్ అఫ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు వి. మురళికృష్ణ, దళిత్ ఇడియన్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కో ఆర్డినేటర్ రాజామణి, జెఆర్డి టాటా అసోసియేషన్ చైర్మన్ వినోద్, ఇండస్ట్రీస్ జిఎం బి. సాంబయ్య, ఏపి ఎస్ఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, యోగా శిక్షకులు సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ యుగేందర్ పాల్గొన్నారు.



# మెట్రో విజయవాడకు మరో మణిహారం..

**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమగ్ర రవాణా ప్రణాళిక..**
**భాగస్వామ్య పక్షాల సూచన లతో దార్శనిక ప్రణాళికకు తుది రూపు...**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)** మెట్రో రైలు ప్రాజెక్టు విజయవాడకు మరో మణిహారం కానుందని. భాగస్వామ్య పక్షాల సలహాలు, సూచనలకు కూడా ప్రాధాన్యమిస్తూ విజయవాడ సమగ్ర రవాణా ప్రణాళిక (సీఎంపీ) కు తుది రూపు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.
మెట్రో రైలు ప్రాజెక్టు సహా విజయవాడ సమగ్ర రవాణా ప్రణాళికపై శుక్రవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ సమీక్షా సమావేశం నిర్వహించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్‌ఎం, ఏపీఎంఆర్‌సీఎల్ డిప్యూటీ సీజీఎం పి.రంగారావు కూడా హాజరైన ఈ సమావేశంలో తొలుత సిస్ట్రా ఎంవీఏ కన్సల్టింగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి అంకుశ్ మల్హోత్రా సీఎంపీ ముసాయిదాను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వచ్చే 25–30 సంవత్సరాల నగర అవసరాలను సైతం పరిగణనలోకి తీసుకొని రూపొందించే దార్శనిక ప్రణాళికను సీఎంపీగా పేర్కొంటామని, విజయవాడ ప్రణాళికకు సంబంధించి ట్రాఫిక్, కుటుంబ సర్వేను పూర్తి చేశామన్నారు. భౌగోళిక స్థితిగతులు, ట్రాఫిక్, రవాణా పరిస్థితులు, రవాణా మౌలిక వసతులు, భవిష్యత్తు జనాభా, ట్రావెల్ డిమాండ్ తదితరాల ఆధారంగా సీఎంపీ ముసాయిదాకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. విజయవాడతో పాటు పరిసర ప్రాంతాలకు సంబంధించి రహదారుల నెట్‌వర్క్, ప్రజా రవాణా, మార్గాలు, రిజిస్టర్డ్ వాహనాలు తదితర అంశాలతో పాటు రహదారి ప్రమాదాలను సైతం విశ్లేషించినట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నవ రాజధాని అమరావతికి గేట్‌వేగా ఉన్న విజయవాడ సమగ్రాభివృద్ధిలో భాగంగా జనాభా అవసరాలకు అనుగుణంగా రవాణా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సి ఉందని, ఈ నేపథ్యంలో కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ రూపకల్పన తుదిదశకు చేరుకుందని.. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ, పోలీస్, ఆర్‌టీసీ, ఎయిర్‌పోర్ట్ అథారిటీ, నగరపాలక సంస్థ తదితర భాగస్వామ్య పక్షాల సలహాలు, సూచనలు తీసుకునేందుకు వీలుగా ఈ సమావేశం నిర్వహించినట్లు వివరించారు. ఇదే విధంగా మెట్రో రైలు ప్రాజెక్టు విజయవాడ నగరానికి గొప్ప ఆస్తి అని. ఫేజ్–1 కారిడార్ 1ఏ (గన్నవరం–పీఎన్‌బీఎస్), కారిడార్ 1బీ (పీఎన్‌బీఎస్–పెనమలూరు) భూ సేకరణ ప్రక్రియకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కృష్ణా జిల్లా పరిధిలోని మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన అంశాల్లో అన్ని సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఆ జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. సమావేశంలో ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎంఎల్‌కే రెడ్డి, డీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కాకులయ్య వీధిలో పడివున్న చెట్టు మొద్దును
# పట్టించుకోని అధికారులు.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ కాకులయ్య వీధిలో 4వ వార్డు లో నాలుగు రోడ్ల కూడలి వద్ద కరెంటు వారు ఒక ఎండిపోయిన చెట్టును నరికారు వైర్లకు ఇబ్బందులు కాకుండా అయితే పని అయిన తరువాత ఆ ఎండిన చెట్టును అక్కడే వదిలేసి వెళ్లిపోయారు అని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. పంచాయతీ సిబ్బందికి చెబితే వారు పట్టించుకోవడం లేదని చెప్పారు. కావున వీలయినంత త్వరగా అధికారులు స్పందించి సరిచేయవలసినదిగా ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# 5వ వార్డులో రోడ్ల పరిస్థితి దయనీయం.

**చినుకు పడితే చితడే.. రోడ్లపైనే మురుగునీరు.**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణ పరిధిలోని 5వార్డులో రోడ్లు అధ్వనంగా ఉన్నాయి. చినుకు పడితే అంతా జలమయంగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. 6వ వార్డులోని శివాలయం ఎదురుగా ఉన్న రోడ్డులో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా పరిస్థితిని గమనించి అధికారులు డ్రైనేజీలు నిర్మించి రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని 5వ వార్డు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# పీ4 విధానం అమల్లో భాగస్వాములు కావాలి

**- సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రా సాకారానికి చేతులు కలపాలి**
**- జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ సాకారానికి స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని, అదేవిధంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా పీ4 విధానాన్ని అమలుచేస్తోందని.. ఈ విధానం అమలుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.
శుక్రవారం ఏపీ రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ రామారావుతో పాటు ఎన్‌టీఆర్ జిల్లా కొత్త మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ డా. జి.సమరం, వైస్ చైర్మన్ వెలగా జోషి, సభ్యులు కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలతో పాటు భవిష్యత్తు కార్యాచరణను డా. జి.సమరం వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయమని.. సరైన కార్యాచరణ ద్వారా భవిష్యత్తులో మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీని జిల్లాలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కొత్త కార్యవర్గం కృషిచేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డా. టి.విజయలక్ష్మి, బి.బాబ్జి, డా. ఎం.అనూరాధ, డా. కె.రమేష్, కె.జయరాజు, కేవీ శ్రీనివాసరావు, ఎం.బలరామ్, బి.సుధాకర్, ఎన్.జోషి తదితరులు పాల్గొన్నారు.

# వారంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్

**: మంత్రి ధనసరి సీతక్క**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**
**జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
లోకల్ బాడీ ఎన్నికలపై మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. వారం రోజుల్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు. మహబూబాబాద్ పర్యటనలో ఉన్న సీతక్క ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. రెండు మూడు రోజుల్లో రైతులకు రైతు భరోసా డబ్బులిస్తామని చెప్పారు. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు అధికారులు. నోటిఫికేషన్ వచ్చిన నెలరోజుల లోపే ఎన్నికలను పూర్తి చేసేలా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం.గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు గతేడాది ఫిబ్రవరిలోనే ముగియగా దాదాపు ఏడాదిన్నరగా ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,600 కోట్లకు పైగా ఆగిపోయాయి. పాలకవర్గాలు ఎన్నికైతేనే ఈ నిధులు వస్తాయి. ఇక మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల గడువు గతేడాది జులై మొదటి వారంలో.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు ఏప్రిల్ లోనే ముగిశాయి.ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ లాంటి పదవులు దక్కితే పార్టీ మరింత బలపడుతుందని కాంగ్రె స్ పెద్దలు భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో.. జులైలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.వాస్తవానికి పంచాయతీ ఎన్నికలను గతేడాదే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం సమగ్ర కుల గణన సర్వే చేపట్టింది. అనంతరం బీసీలకు విద్య, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించింది

# ఆట పాటల విద్య అంగన్వాడీల్లోనే సాధ్యం

## ఐసీడీఎస్ పీడీ నాగమణి



**అనంతపురం ,రూరల్ జూన్ 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఆట పాటల విద్య అంగన్వాడీల్లోనే సాధ్య మని ఐసీడీఎస్ పీడీ నాగమణి అన్నారు. అనంతపురం రూరల్ ప్రాజెక్ట్ పరిధిలోని కక్కలపల్లి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఉమా శంకరమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమం లోభాగంగా సామూహిక అక్షరాభ్యాసం ఐసీడీఎస్ పీడీ నాగమణి శుక్రవారం నిర్వహించారు. మూడేళ్ళు నిండిన చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అంగన్వాడీ కేంద్రాల్లో లభిస్తుందని ఐసీడీఎస్ పీడీ నాగమణి అన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ నాగమణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు 85 శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని, అంగన్వాడీ కేంద్రంలో ఆట పాటల ద్వారా విద్యనందిస్తారని వివరించారు. ఆరు రకాల అభివృద్ధి పిల్లల్లో పెంపొందించే విధంగా అంగన్వాడీ కేంద్రంలో తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. మూడేళ్ల వయస్సు నిండిన పిల్లలను అంగన్వాడీకి పంపి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని సూపర్ వైజర్లు భారతి, జ్యోతి అంగన్వాడీ కార్యకర్తలు సరళ, అపర్ణ, హసీనా, రామలక్ష్మి, వరలక్ష్మి, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ వాహనాల తనిఖీలు ముమ్మరం

### నిఘా వ్యవస్థని పటిష్టం చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్

### వాహనాల తనిఖీలలో పాల్గొన్న సి.ఐ లు, ఎస్సైలు





**అనంతపురం ,జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్ ) :**జిల్లా కేంద్రంలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో వాహనాల తనిఖీలలో భాగంగా నగర సి.ఐ లు, ఎస్సైలు పాల్గొని ,గంజాయి, అక్రమ మద్యం, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా లోతుగా తనిఖీ చేశారు. అనంతరం రోడ్డు భద్రతపై దృష్టి సారించారు. ఆటోలలో అధిక లోడ్ తో ప్రయాణీకులు తరలించకుండా మద్యం సేవించి వాహనాలు నడపకుండా, త్రిబుల్ రైడింగ్ వెళ్లకుండా తనిఖీ చేశారు. అనంతపురం ఒన్ టౌన్, టూటౌన్ , త్రీటౌన్, ఫోర్త్ టౌన్ రూరల్ , ట్రాఫిక్ పోలీసులుముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీ నిర్వహించి ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. నగరంలో వాహనాల రాకపోకలు సులువుగా సాగేలా చర్యలు చేపట్టారు.

**నిర్మానుష్య ప్రాంతాలలో డ్రోన్లతో నిఘా**

జిల్లాలోని డి.హిరేహాళ్ మండల కేంద్రం శివారు ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలలో నేరాలకు తావు లేకుండా పోలీసులు డ్రోన్ల కెమెరాతో నిఘా వేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో మండల పోలీసు స్టేషన్ పరిధుల్లో డ్రోన్ కెమెరాని ఎగురవేశారు. ఓపెన్ డ్రింకింగు, పేకాట, గంజాయి సేవించడం, ఈవ్ టీజింగ్, తదితర నేరాలు జరుగకుండా శివారు ప్రాంతాలతో పాటు తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి డ్రోన్ కెమెరా ఉపయోగించి నిఘా ఏర్పాటు చేశారు.

# మీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

## ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యునియన్ నాయకులకు జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి హామీ

**కర్నూలు, ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**

గత కొన్ని సంవత్సరముల నుండి మున్సిపల్ శాఖలో ఇంజనీరింగ్ కార్మికులు, అత్యవసర విభాగంలో పనిచేయుచున్న వారు ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డిని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కలుసుకొని తమ సమస్యలను విన్నవించుకోవడం జరిగింది. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరం కోసం కృషిచేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఒక్కొక్కటిగా ఆయన దృష్టికి వివరించారు.ముఖ్యంగా అత్యవసర విభాగం అయినటువంటి నీటి సరఫరా, వీది దిపాల కార్మికులకు ఇంజనీరింగ్ టెక్నికల్, నాన్టెక్నికల్ వారు రూ.,29,200, అలాగే 24,500 చెల్లించాలనీ, ప్రభుత్వ సంక్షే మ పథకాలు అమలు చేయ్యాలనీ, 15 సంవత్సరములు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలనీ, 52 అధివారాలు, మరియు పండుగదినాల సెలవులు వర్తింపజేయాలనీ, విధినిర్వహణలో చనిపోయిన కార్మికునికి రూ. 10 లక్షలు, మరియు కుటుంభంలో



ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ, అంగవైకల్యం పొందిన వారికి రూ. 5 లక్షలు మరియు వారి కుటుంభంలో ఒకరికి ఉద్యోగవకాశం కల్పించాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి తమకు కూడా పదవి విరమణ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలనీ, పదవి విరమణ తర్వాత ఇతర ఉ ద్యోగుల మాదిరి గ్రాడ్యుటీతోపాటు కనీస పెన్షన్ పదివేల రూ. ఇవ్వాలనీ పదవీ విరమణ తర్వాత వారి కుటుంభంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ కూరుతూ వారు తమ డిమాండ్లను విన్నవించారు.దీనికి స్పందించిన



తిక్కారెడ్డి తాను సంభందిత శాఖ మంత్రివర్యులల దృష్టికి, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు దృష్టికి, సమస్యలను తీసుకొని వెళ్లి వారి ద్వారా సాధ్యమైనంత మేరకు పరిష్కారానికి కృషిచేస్తానని వారికి తెలియజేయడం జరిగినది.కార్యక్రమంలో పార్టీ నాయకులు జె. పుల్లయ్య చౌదరి, బెత కృష్ణుడు, యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్. మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగశేషులు, కోశాధికారి సునీల్, నగర అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, యం. నారాయణ, పీరా, జి. మధు, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# పిల్లల జీవితాలు డ్రైవర్ల చేతిలోనే ఉంటాయి.

## గుట్కా,మద్యం సేవించి వాహనాలు నడప రాదు, -రవాణా శాఖ అధికారి, ఐశ్వర్యా రెడ్డి.

**కర్నూలు, ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**

గత కొన్ని సంవత్సరముల నుండి మున్సిపల్ శాఖలో ఇంజనీరింగ్ కార్మికులు, అత్యవసర విభాగంలో పనిచేయుచున్న వారు ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డిని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కలుసుకొని తమ సమస్యలను విన్నవించుకోవడం జరిగింది. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరం కోసం కృషిచేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఒక్కొక్కటిగా ఆయన దృష్టికి వివరించారు.ముఖ్యంగా అత్యవసర విభాగం అయినటువంటి నీటి సరఫరా, వీది దిపాల కార్మికులకు ఇంజనీరింగ్ టెక్నికల్, నాన్టెక్నికల్ వారు రూ.,29,200, అలాగే 24,500 చెల్లించాలనీ, ప్రభుత్వ సంక్షే మ పథకాలు అమలు చేయ్యాలనీ, 15 సంవత్సరములు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలనీ, 52 అధివారాలు, మరియు పండుగదినాల సెలవులు వర్తింపజేయాలనీ, విధినిర్వహణలో చనిపోయిన కార్మికునికి రూ. 10 లక్షలు, మరియు కుటుంభంలో



ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ, అంగవైకల్యం పొందిన వారికి రూ. 5 లక్షలు మరియు వారి కుటుంభంలో ఒకరికి ఉద్యోగవకాశం కల్పించాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి తమకు కూడా పదవి విరమణ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలనీ, పదవి విరమణ తర్వాత ఇతర ఉ ద్యోగుల మాదిరి గ్రాడ్యుటీతోపాటు కనీస పెన్షన్ పదివేల రూ. ఇవ్వాలనీ పదవీ విరమణ తర్వాత వారి కుటుంభంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ కూరుతూ వారు తమ డిమాండ్లను విన్నవించారు.దీనికి స్పందించిన తిక్కారెడ్డి తాను సంభందిత శాఖ మంత్రివర్యులల దృష్టికి,



అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు దృష్టికి, సమస్యలను తీసుకొని వెళ్లి వారి ద్వారా సాధ్యమైనంత మేరకు పరిష్కారానికి కృషిచేస్తానని వారికి తెలియజేయడం జరిగినది.కార్యక్రమంలో పార్టీ నాయకులు జె. పుల్లయ్య చౌదరి, బెత కృష్ణుడు, యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్. మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగశేషులు, కోశాధికారి సునీల్, నగర అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, యం. నారాయణ, పీరా, జి. మధు, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# రాయల్ సొసైటీ ఫెలోగా అవుకు అనిల్



**అవుకు జూన్ 13 రిపబ్లిక్ న్యూస్**

నంద్యాల జిల్లా అవుకు చెందిన అనిల్ కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ అకడమిక్ అండ్ సైంటిఫిక్ డెవలప్మెంట్ ద్వారా జూన్ 10, 2025న ప్రతిష్టాత్మకమైన రాయల్ ఫెలో అందించే అత్యున్నత బిరుదు లభించింది. రాయల్ ఫెలోషిప్ విద్యా పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణ, శాస్త్రీయ నాయకత్వం అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన వ్యక్తులలో అనిల్ ఒకరు ఈ ప్రతిష్టాత్మకమైన బిరుదు ప్రపంచవ్యాప్త ప్రభావం పరివర్తనాత్మక ప్రభావం మరియు సమాజానికి శాశ్వతమైన కృషిని మూల్యాంకనం చేసే కఠినమైన,



నిపుణుల నేతృత్వంలోని సమీక్ష ప్రక్రియ తర్వాత ప్రదానం చేయబడుతుంది బిరుదు పూర్తిగా మెరిట్-ఆధారితమైనది మరియు అత్యంత ఎంపికతో కూడుకున్నది. అభ్యర్థుల ఎగ్జిక్యూటివ్ సెలక్షన్ కమిటీ నిర్వహించే బహుళ-దశల సమీక్ష ద్వారా మూల్యాంకనం చేయబడతారు. ఈ కమిటీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పండితులు, పరిశోధకులు మరియు సంస్థాగల నాయకులు ఉంటారు.గతంలో అనగా జులై 31 2023న ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ అనలిటికల్ రివ్యూస్ లో తాను చేసిన పరిశోధనను పబ్లిష్ చేశారు. ఈ పరిశోధనలో భాగంగా దాదాపు 92 రాక్ షెల్టర్స్ మరియు 2300 రాతి బొమ్మలు రికార్డ్ చేశారు. ఈ పరిశోధన







ద్వారా అనిసన్ రివర్ వాలి రాకర్ సైట్ భారతదేశంలోనే అతిపెద్ద రివర్ వ్యాలీ రాక్ ఆర్ట్ సైట్ గా గుర్తించడం జరిగింది. తాను చేసిన ఈ పరిశోధనకు గాను పరిశోధక శాస్త్రవేత్తగా రాయల్ ఫెలో గుర్తించడం జరిగింది. అవుకు ప్రజలు అనిల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మిట్టకందాల గ్రామంలో త్రీఫేస్ మోటర్ కాలిపోవడంతో 24 గంటల్లో 7.5 హెచ్పీ మోటర్ వేయించి, ప్రజల మన్ననలు పొందిన సర్పంచ్ చింతల నారాయణ

**పాములపాడు జూన్ 13 రిపబ్లిక్ న్యూస్:**

పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో తాగునీటి మోటర్ కాలిపోవడంతో గ్రామ సర్పంచ్ చింతల నారాయణ 24 గంటల్లోనే 7.5 హెచ్పి మోటర్ వేయించి, గ్రామ ప్రజల మన్ననలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతల నారాయణ మాట్లాడుతూ గతంలో త్రీఫేస్ మోటర్ కాలిపోవడంతో ఇకముందు నీటి సమస్య రాకూడదని భారీ కెపాసిటీ గల మోటర్ వేయించామని అన్నారు. గ్రామంలో నీటి సమస్య మరియు వీధిలైట్లు సమస్య ఉండకూడదని గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు చింతల కుమార్ స్వామి, ఉప సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదానికి గురైన బైక్ కారు

# బైక్ నుజ్జు నూజు

**అవుకు జూన్ 13 రిపబ్లిక్ న్యూస్**

అవుకు మండలం లింగంబోడు గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది బనగానపల్లె పట్టణంలోని తెలుగు పేటకు చెందిన నాగరాజు, వెంకట రాముడు ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం లింగబోడు కు వెళ్తుండగా ఇనోవా వాహనం ఢీకొనింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. స్థానికులు 108 అంబులెన్స్ లో బనగానపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు.తీవ్ర గాయాలు కావడంతో వైద్యులు మెరుగైన చికిత్స కొరకు కర్నూలు జిల్లా ఆస్పత్రికి తరలించారు.





# చేనేతలకు వేతనాల పెంపు: మంత్రి సవిత

## ఆప్కో, లేపాక్షి పనితీరు మెరుగుకు ఐఐఎంతో ఒప్పందం

అమరావతి, జూన్ 13

వేలాది మంది చేనేతలకు లబ్ధిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచే కీలక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందని రాష్ట్ర బీసీ, చేనేత, టెక్స్టైల్స్ శాఖా మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆప్కోకు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మిక సహకార సంఘాల కింద పని చేసే నేత కార్మికులకు వేతనాలు, చార్జీల పెంపు వర్తిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం చేనేతలకు 50 సంవత్సరాలకే పింఛను ఇస్తామన్న హామీని నిలపెట్టుకునేలా ప్రతి నెలా రూ.4 వేల చొప్పున 92,274 మంది నేతన్నలకు పింఛను అందజేస్తున్నామన్నారు. మర




మగ్గాలకు 500 యూనిట్లు, చేతి మగ్గాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. నేత కార్మికులతో పాటు హస్తకళాకారుల ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల కోసం పోటీలు నిర్వహించబోతున్నామని తెలిపారు. పలు కేటగిరీల్లో ఉత్తమ డిజైన్లను ఎంపిక చేసి విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆప్కో, లేపాక్షి పని తీరు మరింత మెరుగుపరచడానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ విశాఖపట్నం(ఐఐఎం)తో ఒప్పందం చేసుకున్నామన్నారు. పీపీపీ విధానంలో ఇతర రాష్ట్రాల్లో లేపాక్షి షోరూమ్లను ఏర్పాటు చేయబోతున్నామని సవిత తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్

**- ఇళ్లకు భూమి పూజ చేసిన ఏఎంసీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి**






**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 13( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని అంబారిపేట, మొక్కట్రావ్ పేట,ముత్తునూరు, రాంనూర్ గ్రామాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లకు మండల అధికారులతో కలిసి వెల్గటూర్ ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ముగ్గు పోసి,భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన 94 మంది లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి ఎంపీడీవో నరేష్, వెల్గటూర్ ఎంపీడీవో వెంకటేశ్వర రావు, ఎంపీవో శ్రీనివాస్, హౌసింగ్ ఏ ఈ గౌతమి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుండాటి జితేందర్ రెడ్డి, మురళి, గోళ్ల తిరుపతి, పొనుగోటి రాంమోహన్ రావు, అనుమాల మంజుల, గుండాటి సందీప్ రెడ్డి, ముచ్చర్ల కొమురయ్య యాదవ్, సింగతి వెంకటస్వామి, గంద్ర శ్రీకాంత్ రావు, బందెల ఉదయ్, మహేందర్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్, ఎలుక నాగపెల్లి, సింగతి శ్రీనివాస్,కూస లక్ష్మణ్, గాజుల విజయ్, తనుగుల సత్యనారాయణ, బోరకుంట రాజయ్య,, మన్నె జితేందర్, గెల్లు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసలు

**అక్షరాబ్యాసంలో పాల్గొనడం సంతోషంగా ఉంది**



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలో గల శ్రీ నాగోబా వెంకటేశ్వర ఆలయం వద్ద సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ తరపున మాడగుడ, పార్డి, పాట్నాపూర్ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాబ్యాసంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పిల్లలకు చదువుతో మంచి బహిషత్తు ఉంటుందని వారికీ చదువు నేర్చికోవటానికి మొదటి మెట్టు అని పిల్లల చదువు ప్రారంభానికి నంది అని అన్నారు చదువు ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పిల్లలు మంచి చదువు చదివి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభం అయిన హజ్రత్ నౌషా బాలేసాబ్ దర్గా ఉత్సవాలు



**యాలాల 13 జూన్ (రిపబ్లిక్ న్యూస్)** యాలాల మండల కేంద్రం లోని హజ్రత్ నౌషా బాలేసాబ్ దర్గా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో మొదటి రోజు గురువారం రాత్రి సందల్ నిర్వహించారు .గంతల్ మైనుద్దీన్,గఫ్ఫార్ మరియు దర్గా ఉస్మాన్ మియా ఇంటి నుండి సందల్ ను తీసుకొని బయలుదేరాయి. దర్గా లో కమిటీ సభ్యులు అన్ని భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు.

శుక్రవారం సాయంత్రం కూడా దీపాలు లను చుట్టుపక్కల గ్రామస్తులు, మరియు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేసారు . ఈ సందల్ కార్యక్రమం లో కమిటీ సభ్యులు గంతల్ మైనుద్దీన్, అక్బర్ బాబా, అక్రమ్, అహ్మద్, జలీల్, గఫార్, మాలానా, రజాక్, జిలాని, తదితరులు ఉన్నారు

## ఎంపీ నిధులతో ధర్మారం పోచమ్మ గుడి వద్ద బోర్ వెల్ నిర్మాణం





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయం వద్ద నీటి కొరత ఉన్నందున భక్తుల సౌకర్యార్థం బోర్ వెల్ మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ని కోరగా స్పందించిన గడ్డం వంశీకృష్ణ తన ఎంపీ నిధుల నుండి లక్ష యాభై వేల రూపాయలు మంజూరు చేయగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ ఈరోజు పోచమ్మ దేవాలయం వద్ద బోర్ వెల్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవి జనార్ధన్, జంగ మహేందర్, ఈదుల శ్రీనివాస్, కరాటే వేణు మాధవ్, దేవి రాజలింగయ్య, బొమ్మగాని సతీష్ , బాస తిరుపతి, కల్వల రవి, దేవి కిషోర్, సొన్నాయిల గంగయ్య, తోడేటి మోహన్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)** ఇటీవల మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి నియోజక వర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలోమాదిగ సామాజికవర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మరియు మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలిపారు

## పెద్దపల్లి జిల్లా ఎలిగేడు ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన తనుగుల సత్యనారాయణ




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సమక్షంలో ఈరోజు నూతనంగా ప్రారంభమైన ఎలిగేడు పోలీస్ స్టేషన్ ప్రథమ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన తనుగుల సత్యనారాయణ గతంలో ధర్మారం ఎస్ ఐ గా సమర్థవంతంగా పని చేసి అందరి మన్ననలు పొందారు

# సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరస్తులను పట్టుకోవాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**సైబర్ వారియర్స్ తో నూతన సాంకేతిక విధాన ఉపయోగాలు, వినియోగం పై శిక్షణ**

**స్టేషన్కు వచ్చే సైబర్ బాధితుల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించే దిశగా కార్యచరణలు ప్రారంభించాలి.**

**పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పలు అప్లికేషన్లను వినియోగించి త్వరితగతిన నేరస్తులను పట్టుకోవాలి.**

**స్టేషన్ నందు ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలి.**

**సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు త్వరగా తిరిగి సెల్ఫోన్ వచ్చే విధంగా కృషి చేయాలి.**






**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** పోలీస్ స్టేషన్లో వారిగా కేటాయించబడిన సైబర్ వారియర్ లతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ సాయంత్రం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్ నందు సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచనలు ఇస్తూ పోలీస్ స్టేషన్లో ఎలాంటి పెండెన్సీ లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. సైబర్ బాధితుల పట్ల త్వరితగతిన స్పందించి సైబర్ పోర్టల్ నందు ఫిర్యాదును నమోదు చేసి డబ్బులను త్వరితగతిన ఆపే విధంగా కృషి చేయాలన్నారు. పోలీసు వ్యవస్థలు చాలా రకాల అప్లికేషన్లు మరియు విధానాలు రూపొందించబడి ఉన్నాయని వాటిని వినియోగించి సైబర్ నేరగాళ్లను పట్టుకొని పరిశోధన చేసి తిరిగి వారికి డబ్బులు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా నేరాల నందు సెల్ఫోన్ ఆధారంగా కాల్ డేటాను పరిశీలించే విధానాన్ని ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా నేర్చుకుని నిష్ణాతులు కావాలని తెలిపారు. ఈ రకంగా పరిశోధన చేసినప్పుడు నేరస్తులను కనుగొని వారిని కోర్టులను ప్రవేశపెట్టి తగు శిక్షలు వచ్చే విధంగా విధులను నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా సెల్ఫోన్ బాధితులకు వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేసి బాధితులకు వీలైనంత త్వరగా తిరిగి సెల్ఫోన్ వచ్చే విధంగా దర్యాప్తును కొనసాగించి అందజేయాలన్నారు అలాంటి సందర్భాలలో జిల్లా పోలీసులపై ప్రజలలో మరింత నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి డిసిఆర్బి సిహెచ్ నాగేందర్, డిసిఆర్బి సిఐ పాండేరావు, ఎస్సై మహేందర్, పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి భూములు ఆక్రమించలేదు అసత్య ఆరోపణలు చేయొద్దు

**సక్రమంగా అన్ని హక్కులు ఉన్న భూములు మాత్రమే కొన్నా**

**ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన భూములు లేవు**

**మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



**అనంతపురం, జూన్ 13 ( రిపబ్లిక్ న్యూస్) :** నేను ఆలమూరులో ఎవరి భూములు ఆక్రమించలేదనీ అసత్య ఆరోపణలు చేయొద్దనీ పల్లె రఘునాథ్ రెడ్డి ఆరోపించారు.ఎంతో వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఒక ప్రతిష్టాత్మకమైన అగ్రికల్చర్ కళాశాల హార్టికల్చర్ కళాశాలను స్థాపించాలనే లక్ష్యంతో కే యం షఫీవుల్లా , కేఎం సైఫుల్లా మాజీ ఎంపీకి సంబంధించిన అన్ని హక్కులు కలిగిన వారి పూర్వీకుల ఆస్తి 204 ఎకరాలు శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా ఆ కళాశాల నిర్మాణానికి ఈ భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. మొదటి దశలో 117 ఎకరాలు డాక్యుమెంట్ నెంబర్ 50 14 /2016 రెండవ దశలో 86.99 ఎకరాలు డాక్యుమెంట్ నెంబర్ 7779/2016 లో శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీపై భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు.కే యం షఫీవుల్లా ,కేఎం సైపుల్ల లాంటి వాళ్లు ఎంతో ఉన్నతమైన కుటుంబానికి చెందిన వారి ఆస్తులు ఒక మంచి కలశాల నిర్మాణానికి ఆలమూరు వద్ద వారి హక్కు కలిగిన 204 ఎకరాల భూమిని మా సంస్థ అయిన శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కి ఆ భూములను రిజిస్ట్రేషన్ చేయించారన్నారు.అయితే ఈ భూములు పరిశీలించిన తర్వాత వీటికి కొనకముందే జిల్లా కలెక్టర్ కోన శశిధర్ ,ఆర్డిఓ మధుసూదన్ ,తహసిల్దార్ ,విఆర్ఓ సర్వేయర్ ద్వారా ప్రభుత్వ రికార్డులు పరిశీలించిన తర్వాతనే ఇవి సక్రమైనవే అని రెవెన్యూ యంత్రాంగం ఇచ్చిన ఆదేశాల ప్రకారమే వాటిని ఆ కళాశాల నిర్మాణానికి శ్రీ బాలాజీ సొసైటీ ద్వారా కొనడం జరిగిందనీ ఈ భూముల్లో ఏ ఇతరులకు సంబంధం లేదన్నారు.వారు ఆరోపిస్తున్న వాటిలో ఎస్సీలకు కానీ ఎస్టీలకు కానీ బీసీలకు సంబంధించిన భూములు లేవని అలాంటి భూములు ఆక్రమించుకోవాల్సిన అవసరము కూడా నాకు లేదన్నారు. ఎస్సీల భూములు ఆక్రమించానని ఆరోపణ చేశారు. నేను ఎస్సీ ఎస్టీ బీసీలకు సహాయం చేసే వ్యక్తినే కానీ వారి భూములు తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు. నా సొంత గ్రామమైన పల్లెవాండ్లపల్లిలో నా స్వంతమైన 5 ఎకరాల భూమిని ఎస్సీల ఇళ్ల స్థలాలకు కోసం ఉచితంగా దానం చేయడం జరిగింది. జూన్ 12న ఆలమూరు చెందిన ఇద్దరు ముగ్గురు వ్యక్తులు అనంతపురం ప్రెస్ క్లబ్ బుక్ వచ్చి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మా భూములు ఆక్రమించారని నాపైన ,నా కళాశాల పైన నా భూములపైన చాలా సార్లు పదేపదే ఆరోపణ చేస్తూ వస్తున్నారు.ఏలూరు వెంకన్న సరెండర్ చేసిన భూములు కే యం షఫీ వుల్లా కేఎం సైపుల్లాకు భూమిపై హక్కులు కలిగి ఉన్నాయని, మరి ఇతరులెవరికి ఆ భూములు చెల్లవని, ఆ పట్టాలు కూడా రద్దు చేస్తూ 24.5.1988 ల్యాండ్ రిఫార్మ్స్ అథారిటీ ట్రిబనల్ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత వేలూరి వెంగన్న తదుపరి హైకోర్టుకు వెళ్లినప్పటికీ అక్కడ కూడా ఇవి చెల్లవని తీర్పు ఇవ్వడం జరిగింది. తదుపరి వ్యక్తులు స్థానిక అనంతపురం అప్పటి ఆర్డీవో మధుసూదన్ కి కూడా అప్పీలు చేసుకోవడం జరిగింది.ఆర్డీఓ మధుసూదన్ 19.12.22 న డి ఐ ఎస్ నెంబర్ డి 2బి బి1004/2022 వీటిపై విచారం చేసి శ్రీబాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కళాశాల కొన్న భూములు సక్రమమైనవే అని నిర్ధారించడం జరిగింది. ఈ కళాశాల ఆధీనంలో ఉన్న భూముల్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు సంబంధించిన భూములు లేవని నివేదికలు కూడా ఆర్డీఓ ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక తహసిల్దార్ ఈ భూములపై విచారణ చేసి 22/12/2020 న ఈ భూములు కేం షఫీ ఉల్లా సైపుల్ల వారి హక్కు కలిగిన భూమిని శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కొనుగోలు చేసిన భూమి సక్రమైనదే అని ఇతరుల భూమి లేదని అప్పటి తాహసిల్దార్ కూడా ఈ విచారణ లో నివేదికలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అప్పటి జిల్లా కలెక్టర్ ఈ భూములు ప్రభుత్వ అసైన్డ్ భూమి కాదు ఏ ఇతర వ్యక్తులకు సంబంధించింది కాదనీ శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కేం షఫీ వుల్లా, సైపుల్లా నుంచి కొనుగోలు చేసిన భూమి అని కలెక్టర్ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగింది. జిల్లా రెవెన్యూ యంత్రాంగం ద్వారా అన్ని సక్రమమని నివేదికలు ఇచ్చినప్పటికీ కూడా పదేపదే మాజీ పల్లె రఘునాథ్ రెడ్డి పైన శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీపైన కొందరు లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదని సూచిస్తున్నానన్నారు.

**మాపై అక్రమ కేసులు పెట్టారని వారు చేసిన ఆరోపణలు నిజం కాదు.**

శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా నడుస్తున్న కళాశాలలో ఇతరులకు సంబంధించిన ఎవరి భూమి లేదని న్యాయస్థానాలు ,జిల్లా రెవెన్యూ అధికారులు స్పష్టంగా తగిన ఉత్తర్వులు నివేదికలు ఇచ్చినప్పటికీ ఇంకా పదేపదే తమకు పట్టాలు ఇచ్చారని కళాశాల భూముల్లోకి అక్రమంగా ఎంతో దౌర్జన్యంగా చొరబడి కళాశాలకు సంబంధించిన ప్రహరీ ఫెన్సింగ్ వాటికి సంబంధించిన 328 స్తంభాలు, 1,80,000 విలువచేసే ఆస్తిని నష్టపరచడం జరిగింది. అంతేకాకుండా కళాశాల సిబ్బందిపై కూడా వారు దౌర్జన్యంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయంపై అప్పటి అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు కోర్టులో వారు కోర్టుకు వెళ్ళడం జరిగింది.అంతే తప్ప ఈ భూములపై కాదన్నారు .

వీరి వెనుక ఉన్న వ్యక్తులకు ఒకటే చెబుతున్నా.నేను కళాశాలల కోసం కొన్న భూములు ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల ప్రకారం అన్నీ లీగల్ గా చూసుకున్న తర్వాతనే సక్రమమైన భూములు అని నిర్ధారించుకున్న తర్వాతనే కొనుగోలు చేశాను తప్పితే ఎవరి భూములు ఆక్రమించాల్సిన అవసరం లేదు. ఎవరికైనా ఇంకా అనుమానం ఉంటే నా కళాశాల భూములు ఎవరైనా పరిశీలించుకోవచ్చు .అన్ని రికార్డులు సక్రమంగానే నా వద్ద ఉన్నాయి. పేదల భూములు ఆక్రమించుకోవాల్సిన గత్యంతరం నాకు ఎప్పుడు పట్టలేదు. కేవలం నా ప్రతిష్టకు భంగం కలిగే విధంగా పదేపదే లేనిపోని ఆధారాలు లేని విషయాలను కొన్ని మీడియా ద్వారా సోషియల్ మీడియాలో కొందరితో చెప్పించడం పనికిమాలిన చర్య. ఇకపై నా వ్యక్తిగత ప్రతిష్టకు నా కళాశాలల ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తే అలాంటి వ్యక్తులపై చట్ట ప్రకారం న్యాయస్థానాల ద్వారా చర్యలు తీసుకునేందుకు వెనకాడనని ఎవర్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యంగా కొందరికి సూటిగా చెప్తున్నా .నా మంచి తనం చేతకాని తనంగా భావించవద్దు.అదే పనిగా నా ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా కొంతమంది ప్రోత్బలంతో వెనక ఉండి కుల సంఘాలను అడ్డంపెట్టుకుని కరపత్రాల ద్వారా సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు అలాంటి వారిని ఉపేక్షించను. ఎవరిని కూడా వదిలిపెట్టను. చట్టపరంగా చర్యలు తీసుకుంటా. సివిల్ యాక్ట్ ప్రకారం వారిపై అన్ని విధాలుగా ముందుకు వెళ్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియా ద్వారా వెల్లడించారు.

### రెవెన్యూ అధికారులే రైతుల భూములను
# ఏపీఐఐసీకి అప్పనంగా అప్పగించారు
## బలవంతపు భూసేకరణ ఆపాలి -సి.ఐ.టి.యు. రామాంజనేయులు

**అనంతపురం,రాప్తాడు జూన్ 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :** నియోజకవర్గం మండలంలోని బొమ్మేపర్తి గ్రామరెవెన్యూ పొలంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ పేరుతో రైతుల భూముల్లో రాబందుల పడ్దారనీ,బలవంతపు భూసేకరణ భూములను ఆపాలని రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి తాసిల్దార్ కి మెమొరాండం ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య , సి.ఐ.టి. టు జిల్లా ఉపాధ్యక్షులు టి రామాంజనేయులు మాట్లాడుతూ రాప్తాడు మండలం బొమ్మేపర్తి రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 37 తో పాటు 27 మంది రైతులకు సంబంధించి దాదాపు 120 ఎకరాలను 60 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు డి పట్టాలు మంజూరు చేయడం జరిగింది ఆభూమిలో రైతులు పెద్ద పెద్ద గుట్టలు,రాళ్లు,ఉన్నటువంటి వాటిని ఒక్కో రైతు 5 లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయల.వరకు ఖర్చు పెట్టుకుని భూమిని చదును చేసుకోవడం జరిగిందన్నారు.అదే భూమిలో బోర్లు వేసుకుని రైతులు తోటలు పాడి కోసం షెడ్లు ఏర్పాటు చేసుకొని



ఆవులు,గొర్రెలు, మేకలు,పెంచుకుంటూ అక్కడే జీవనం సాగిస్తూ ఉన్నామన్నారు వీరికి ఆ భూమి తప్ప ఎక్కడే గాని సెంటు భూమి కూడా లేదు ఉన్న ఈ కాస్త భూములు లేకపోతే మా కుటుంబాలకు ఆత్మహత్యలే శరణ్యమానీ తెలిపారు ప్రభుత్వం గత సంవత్సరం ఆగస్టు నెలలో ఏపీఐఐసీ పరిశ్రమల పేరుతో భూములు కావాలని స్థానిక తహసిల్దార్ కి లేఖ రాస్తే ఈ సంవత్సరం మార్చి నెలలో తహసిల్దార్ బొమ్మపర్తి పొలంలోని 307 సర్వేనెంబర్ లో ఉన్నటువంటి 114 ఎకరాలను ఏపీఐఐసీ వారికి అప్పగించడానికి తహసిల్దార్ లెటర్ పంపారన్నారు.అయితే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం కనీసం ఆ రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా పరిశ్రమల పేరుతో ఆ భూములను పేదల నుండి దూరం చేయడం చాలా దుర్మార్గమైనటువంటి విషయమాని,పరిశ్రమలు ఉపాధి అవసరమే కానీ పేదల చేతుల్లో ఉన్న భూములను తీసుకోవడం సబబు కాదన్నారు.ఎటువంటి ఆధారం లేని వారికి ప్రభుత్వం సహాయం చేయాల్సింది పోయి ఇలా వారికి సమాచారం తెలియకుండా దౌర్జన్యంగా తీసుకోవడం అన్యాయమైనది అందువల్ల ఆ కుటుంబాలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం వేరే భూములు చూసుకోవాలని మేము ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల కోసం మా భూములు ఇవ్వలేమని రైతులతో కలిసి తాసిల్దార్ కి మెమరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పోతలయ్య,, రైతులు ముత్యాలప్ప వన్నూరప్ప నిర్మల, మౌనిక,, పార్వతమ్మ, ఎల్లమ్మ, మల్లికార్జున మాధవయ్య,, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వర దంపతులకు పల్లకీసేవ
## - మహానందిలో శృంగేరి పీఠాధిపతి పూజలు - మహానందీశ్వరుడిని దర్శించుకున్న డ్వామా నూతన పీడీ



**మహానంది, జూన్ 13, (రిపబ్లిక్ న్యూస్):** మహానందీశ్వర దంపతులకు శుక్రవారం రాత్రి పల్లకి సేవ వైభవంగా జరిగింది. ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు స్వామి మూర్తులను అలంకరించారు. గణపతి పూజ చేసి, అలంకార హారతులు ఇచ్చి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువుంచారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం కన్నుల పండువగా సాగింది. భక్తులు పల్లకిని మోస్తూ ఉత్సవం వెంట సాగారు.



**శృంగేరి పీఠాధిపతి పూజలు:**
మహానందీశ్వర స్వామి సన్నిధిలో శృంగేరి విరూపాక్ష పీఠం ప్రస్తుత పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యా నృసింహ భారతి స్వామి శుక్రవారం పూజలు చేశారు. వేద పండితులు రవిశంకర్ అవధాని, ఆలయ సూపరింటెండెంట్ నీలంకంఠ రాజు, పండితులు ఆయనకు స్వాగతం పలికారు. వారు స్వామి, అమ్మవారిని దర్శించుకుని అభిషేకం, అర్చనలు గావించారు. దర్శనం అనంతరం పీఠాధిపతుల వారికి పండితులు మహానందీశ్వరుని ప్రసాదాలు అందించారు.



**మహానందిలో డ్వామా నూతన పీడీ పూజలు:**
మహానందీశ్వర స్వామి సన్నిధిలో డ్వామా నూతన పీడీ సూర్యనారాయణ శుక్రవారం పూజలు చేశారు. దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, ఏపీవో మల్లికార్జున స్వాగతం పలికారు. ఆయన శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. దర్శనం అనంతరం స్థానిక అలంకార మండపంలో వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనాలు చేసి స్వామి వారి ప్రసాదాలు అందించారు.

## నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి
### కొత్త న్యాయ చట్టాల మీద ప్రతి ఒక్కరూ పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.
### నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి





**మదనపల్లి(రిపబ్లిక్ న్యూస్)జూన్ 13** మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో నేడు జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు.ఈ సమావేశంలో ఇటీవల జిల్లా పరిధిలో చోటు చేసుకున్న ముఖ్య నేర సంఘటనలు, వాటిపై చేపట్టిన విచారణలు, పరిష్కారాల పురోగతి పెండింగ్ లో ఉన్న గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సిఆర్పీసీ కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా సిసిటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. అలా అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసులు మరియు వ్యక్తుల పూర్తీ సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందని తెలిపారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ కు సంభందించిన అధికారులను వారి యొక్క కేసుల వివరాలు సిసిటీఎన్ఎస్ లో నమోదు చేశారో లేదో అని అరా తీశారు.మహిళా సంబంధిత నేరాలపై ప్రత్యేక శ్రద్ధతో దర్యాప్తు జరపాలి, దొంగతనాలు జరగకుండా చూడాలని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త న్యాయ చట్టాల మీద అవగాహన కలిగివుండాలని, నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.సమిష్టి కృషి, సమన్వయంతో పనిచేసి జిల్లాలో నేరనియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అదనపు ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మదనపల్లి డిఎస్పీ శ్రీ.ఎస్. మహేంద్ర గారు, స్తానిక పోలీసు అధికారులు, మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## సింగసముద్రం MPP స్కూల్ నందు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**సింగసముద్రం రిపబ్లిక్ న్యూస్)జూన్ 13** చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలోని సింగసముద్రం గ్రామం లోని MPP ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నూతన విద్యా సంవత్సరం సందర్భంగా పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సింగసముద్రం పంచాయతీ %TDP% అధ్యక్షుడు సుబ్రమణ్య , ఐటీడీపీ రామకుప్పం పంచాయతీ అధ్యక్షుడు గణేష్ క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణ గారు , గ్రామ నాయకులు అప్పోజీ, గిరి దాసులు, నరసింహులు, బాబు, మంజునాథ్, సనావుల్లా, సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు, పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తూ, వారిని ప్రోత్సహించేలా మాట్లాడారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభివృద్ధి పరచడానికి సమిష్టిగా పని చేయాలన్నారు. ప్రతి పిల్లవాడు చదువు ద్వారా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు.

## ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన డి.రమేష్ బాబు



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 13**
రామసముద్రం మండల నూతన ఎస్సైగా డి.రమేశ్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాయచోటి స్పెషల్ బ్రాంచ్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా ఉన్న రవికుమార్ రాయచోటి వీఆర్ కు బదిలీ అయ్యారు. మండల పరిధిలోకి వచ్చే ప్రతి ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తానని, మండలంలో శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా కృషి చేస్తానని ఎస్సై రమేశ్ అన్నారు.

## రామసముద్రం ఐసిడిఎస్ సూపర్వైజర్ గా రమాదేవి



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 13**
మండలంలోని ఐసీడీఎస్ సూపర్వైజర్ గా రమాదేవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న చంద్రకాంత తంబళ్లపల్లి మండలానికి బదిలీ కావడంతో పుంగనూరు ఐసీడీఎస్ పరిధిలో సూపర్వైజర్ గా పనిచేస్తున్న రమాదేవి రామసముద్రానికి బదిలీపై వచ్చారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం, ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని తెలిపారు.

## విత్తన పంపిణీ లో డి కృషి యాప్ లోని సాంకేతిక అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి వ్యవసాయం బుడితి రాజశేఖర్ ఐఏఎస్



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 13 (దక్షిణాది న్యూస్)**
ఈ రోజు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వ్యవసాయ సహకారం) బుడితి రాజశేఖర్ ఐఏఎస్, రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు ఐఏఎస్ విజయవాడ డివిజన్ లోని గోల్లపూడి రైతు సేవా కేంద్రము ను సందర్శించారు . పర్యటన ముఖ్య ఉద్దేశ్యం తెలుపుతూ ప్రస్తుతం విత్తన పంపిణీ జరుగుతున్న దరిమిలా, విత్తన పంపిణీ లో వినియోగిస్తున్న డి కృషి యాప్ ద్వారా చేపట్టిన విత్తనాల పంపిణీ ప్రామాణిక విధానాన్ని (%బూఞా%) పరిశీలించడం కోసం పంపిణీ విధానములో పరిపాలనా సాంకేతిక విభాగాల సమన్వయాన్ని అధ్యయనము చేయడం గురించి సందర్శించారు .ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వ్యవసాయం %డ% సహకార శాఖ) రాజశేఖర్ ఈ వ్యవస్థను క్షేత్ర స్థాయిలో సమీక్షించి, ప్రస్తుత విత్తన పంపిణీ విధానాన్ని బలోపేతం చేయడం, మెరుగుపరచడం, తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, సులభంగా విత్తనాలు అందేలా లక్ష్యంగా పెట్టుకుని తగు విధమైన మార్పులు ,క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న పరిస్థితులను తెలుసుకోవటం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.
ఈ సందర్భంలో రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులతో ముఖాముఖి చర్చలు జరిపి, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నారు.
వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు, డి కృషి యాప్ రూపొందించిన %చీ×జ% జాతీయ ఇన్ఫర్మేషన్ సెంటర్ సాంకేతిక బృందముతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సూచనలు ఇస్తూ, విత్తనాల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతంగా, ఎటువంటి సమస్యల లేకుండా నిర్వహించేలా మార్పులను సూచించారు.
రాష్ట్ర కమిషనరేట్ సంయుక్త సంచాలకులు (విత్తనాలు) కృపాదాస్ ఈ కార్యక్రమానికి సమన్వయం చేసారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తో ప్రస్తుత విత్తన పంపిణీ విధానము వివరాలు, అవసరమైన మార్పులపై చర్చించారు.



ఈ సందర్భనలో అదనపు సంచాలకులు (విత్తనాలు) వినయ్ చంద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి, సహాయ సంచాలకులు విజయవాడ బి.వి.రావు, వ్యవసాయ అధికారి విజయవాడ, ఏపీ సీడ్స్ విజయవాడ అధికారులు, సచివాలయ సిబ్బంది, మరియు రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో రైతులకు వరి పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ జరిగింది.

## నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాల్గొన్న నందిగామ ఎమ్మెల్యే సౌమ్య , జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**నందిగామ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ - విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆరు లైన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు సంబంధించి శుక్రవారం విజయవాడ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ కేసినేని శివనాద్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, గద్దె రామ్మోహన్, వసంత్ కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య మరియు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ హెచ్ఎఐ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, నగరపాలక సంస్థ తదితర శాఖలతో ఐకాన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను భాగస్వామ్య పక్షాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.





# ప్రజలకు మరింత చేరువగా న్యాయ సేవలు

## కేంద్రం నుండి నిధులు రాబట్టేందుకు కృషి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ

### రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి జూన్ 13( రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో న్యాయశాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శుక్రవారం అమరావతి వెలగపూడి సచివాలయంలోని న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, ముఖ్య అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతన కోర్టుల భవనాలకు, గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఆయా ప్రాంతాలలోని న్యాయవాదుల సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరుల నుండి వినతులు వస్తున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో అవసరాలు, డిమాండ్లను బట్టి నూతన నిర్మాణాల ప్రతిపాదనలను సిద్ధం చేసి కేంద్ర న్యాయ శాఖకు నివేదించి నిధులు రాబట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని న్యాయశాఖ కార్యదర్శికి మంత్రి ఫరూక్ సూచించారు. రాష్ట్రంలో గ్రామ న్యాయాలయాలను ప్రారంభించేందుకు న్యాయశాఖ తరపున అన్ని చర్యలు చేపట్టి, ఆర్థిక శాఖకు నివేదించి సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఆదేశించారు. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల పనితీరును మెరుగుపరిచేందుకు, అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు, ఇందుకు అవసరమయ్యే నిధులు పొందేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఈ- కోర్టులను ఏర్పాటు చేసే ప్రాజెక్టు



కార్యరూపం దాల్చేలా హైకోర్టు కు నివేదించి ఆ దిశగా చర్యలు చేపట్టాలని న్యాయశాఖ అధికారులకు మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు. ప్రజలు న్యాయవ్యవస్థ సేవలను మరింత సునాయసంగా పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా న్యాయ,చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలు, సదస్సులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరం ఉన్న అర్హులందరికీ లీగల్ ఎయిడ్ సమకూర్చడానికి కృషి చేయాలని న్యాయశాఖ అధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశించారు.

### మైనారిటీలకు బాసటగా తల్లికి వందనం
### గత ప్రభుత్వం కంటే 54 శాతం ఎక్కువ లబ్ది

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో భాగంగా తల్లికి వందనం పథకం మైనారిటీల కుటుంబాలకు ఎంతో బాసటగా నిలిచిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తల్లికి వందనం పథకంలో మైనారిటీలకు చేకూరిన లబ్ధికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వం కంటే 54 శాతం ఎక్కువ లబ్ధి అర్హులైన మైనార్టీలకు చేకూరిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 4.81 లక్షల మంది ముస్లిం (దూదేకుల, నూర్ భాషా కులాలకు మినహాయించి), క్రిస్టియన్ మైనారిటీల విద్యార్థులకు రూ. 718.95 కోట్లు ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల అకౌంట్ల లోకి జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 2023-2024లో కేవలం 3.12 లక్షల మంది విద్యార్థులకు రూ. 468 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం నేతృత్వంలో తల్లికి వందనం పథకంలో 54 శాతం అదనంగా, 1.69 లక్షల మంది విద్యార్థులకు రూ. 250.94 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 66414 మందికి, బిసి- ఈ ముస్లింల విభాగంలో 4,01,825 మందికి, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 12,761 మందికి, మొత్తం 4.81 లక్షల మందికి కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా మైనారిటీల కుటుంబాలకు లబ్ధి చేకూరడం పట్ల మైనారిటీలందరూ ఆనందంలో ఉన్నారని మంత్రి ఫరూక్ పేర్కొంటూ మైనారిటీల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు.

# హజ్ యాత్రికుల తిరుగు ప్రయాణం ప్రారంభం

## హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో దిగిన 49 మంది తొలి బృందం

### ప్రభుత్వ ఏర్పాట్ల పై సంతృప్తి- మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి జూన్ 13( రిపబ్లిక్ న్యూస్) :**
హజ్ యాత్ర-2025కు బయలుదేరి వెళ్లిన యాత్రికులు తమ ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా ముగించుకొని తిరుగు ప్రయాణాల రాక ప్రారంభమైందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అమరావతిలో ప్రకటన విడుదల చేశారు. లిరాష్ట్రం నుండి బయలుదేరిన 1618 హజ్ యాత్రికులలో తొలివిడతగా శుక్రవారం (13.06.2025) 49 మంది యాత్రికులు హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు సురక్షితంగా చేరుకున్నట్లు తెలిపారు. హజ్ యాత్రికులందరికీరాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, పర్యవేక్షణ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హజ్ యాత్ర లో పవిత్ర మక్కా, మీనా, అరఫాత్, ముజ్ దలిఫా, మదీనా ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్స్పెక్టర్ లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, హాజీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. హజ్ యాత్రకు అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు హైదరాబాదు కు చేరుకున్న తొలి బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపి నాయకుడు బోగోలు నాగన్న మృతి పట్ల సంతాపం.

## పార్టీలకు అతీతంగా సంతాపం తెలిపిన రాజకీయ నాయకులు.



మృతుడు బోగోలు నాగన్న( దాచిన చిత్రం)

**వెలుగోడు జూన్ 13 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు మండలం మోత్కూరు గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకర్ నాయుడు తండ్రి బోగోలు నాగన్న(80 సంవత్సరాలు) మృతి పట్ల పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి బాలాజీ విద్యా సంస్థల అధినేత వెంకటస్వామి, గోపవరం పుల్లయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ రెడ్డి, . వైఎస్ఆర్సిపి నియోజకవర్గ నాయకులు దేశం తిరుపం రెడ్డి, మోత్కూరు గ్రామ వైసిపి నాయకులు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి, ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని దేవుని ప్రార్థించారు. మృతుడు బోగులు నాగన్న తన రాజకీయ ప్రస్థానంలో మోత్కూరు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ గా, గ్రామ పంచాయతీ వైఎస్ సర్పంచ్ గా, సింగల్ విండో వైస్ చైర్మన్ గా ఎన్నికై ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి



మురుగు కాలువల శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

**బండి ఆత్మకూరు,జూన్ 13, (రిపబ్లిక్ న్యూస్):-** గ్రామాల్లో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని గ్రామ సర్పంచ్ వెంకట లక్ష్మమ్మ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ సుజాత ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె క్రమంలోని మురుగు కాలువలను శుభ్రం చేయించి, చెత్త, చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రోడ్ల పైన మురుగునీరు పారవేరాదన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవ దైనందిన జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలి






### డోన్ ఆర్డిఓ నరసింహులు

**కొలిమిగుండ్ల/ నంద్యాల, జూన్ 13, రిపబ్లిక్ న్యూస్ :-**
ప్రతి మనిషి జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలని డోన్ రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని బెలూం గుహల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దాదాపు 1850 మందితో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోదరతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డోన్ ఆర్డిఓ నరసింహులు మాట్లాడుతూ ప్రతి మానవుని దైనందిన జీవితంలో యోగా ప్రక్రియ నిరంతర సాధన కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పుణ్యక్షేత్రాలలో నిర్వహించి భక్తులను, యాత్రికులను మమేకం చేసి యోగా కార్యక్రమంలో ఆరోగ్యాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రధానోద్దేశంతోనే జిల్లాలోని శ్రీశైలం, మహానంది తదితర



పర్యాటక ప్రాంతాలలో యోగ విన్యాసాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు ఈ క్రమంలోనే భాగంగా బెలూం గుహల ఆవరణలో దాదాపు 1850 మందితో యోగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద, దేశంలో పొడవైన గుహలుగా ప్రసిద్ధి చెందిన బెలూం గుహల ఆవరణలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. బెలూం గుహలకు భౌగోళిక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాచే గుర్తింపు దక్కడం విశేషమని ఆర్డిఓ పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 8 లక్షల మంది యోగాంధ్ర అప్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆర్డీవో కృతజ్ఞతలు తెలిపారు.




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. ఇలాంటి యోగా కార్యక్రమాలు ప్రతి వ్యక్తి నిత్యం ఆచరించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డిఎంహెచ్ఓ ఈ సందర్భంగా కోరారు.
జిల్లా ఆయుష్ శాఖ యోగ ట్రైనర్లు ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్థాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్ట్రాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు.

# ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్

**బండి ఆత్మకూరు, జూన్ 13, (రిపబ్లిక్ న్యూస్) :-** స్థానిక ఆదర్శ పాఠశాలలో 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6, 7,8,9 తరగతులతోపాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు విద్యాశాఖ అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రకటన శుక్రవారం ఆయన జారీ చేశారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 10 న ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని ఈనెల 20 తారీకు గడువు ముగుస్తుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 24న స్థానిక ఆదర్శ పాఠశాలలో ఉదయం తొమ్మిది గంటలకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఓసి బీసీలకు ప్రవేశ రుసుము 150 రూపాయలు ఎస్సీ, ఎస్టీలకు రూ 75 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

# ఆర్ జి ఏం కళాశాల నందు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, జూన్ 13, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా పరిధిలోని ఆర్జీఎం కళాశాల నందు శుక్రవారం నంద్యాల రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లలను తరలించే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాల గురించి వివరించడం జరిగింది. మెరుగైన భద్రత, పర్యవేక్షణ కోసం అన్ని విద్యా సంస్థ బస్సులలో సీసీటీవీలు, డాష్ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయడం వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించి స్పష్టత ఇవ్వబడింది. విద్యార్థుల రవాణా చేయు సమయంలో సమయ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, అతివేగం, రద్దీని నివారించాలని డ్రైవర్లకు సూచించబడింది. అలాగే బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పర్మిట్, ఫిట్నెస్, పొల్యూషన్ లాంటి ధృవీకరణ పత్రాలను అప్డేట్ చేసుకోవాలి అని సూచించారు. డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి కాలక్రమేణా వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం, అలాగే డ్రైవింగ్కు అనుమతించబడిన వయస్సు పరిమితిని



ఖచ్చితంగా పాటించాలన్న సూచనలు చేశారు. ఈ కార్యక్రమం నందు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించడం అవగాహన కల్పించడం, విద్యార్థుల రోజువారీ ప్రయాణంలో భద్రత, శ్రేయస్సును లక్ష్యంగా పెట్టుకోవాలని డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఐశ్వర్య రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్‌హెచ్ 65 విస్తరణ

## - భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలతో తుది డీపీఆర్ -- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ – హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణలో భాగంగా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తుది డీపీఆర్‌ను పక్కాగా రూపొందించాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు.
నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆరు లైన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు సంబంధించి శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్ హెచ్ఎఐ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, నగరపాలక సంస్థ తదితర శాఖలతో ఐకాన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను భాగస్వామ్య పక్షాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి విజయవాడ సెక్షన్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ 226 కిలోమీటర్ల మేర ఎన్ హెచ్ 65 రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరించడం శుభపరిణామన్నారు. అయితే ప్రాజెక్టు రూపొందించడంలో అన్ని శాఖల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రాజెక్ట్ రిపోర్ట్ పక్కాగా ఉండాలన్నారు. ప్రస్తుత ట్రాఫిక్ సమస్యను, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విస్తరణలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ప్రధాన వాణిజ్య, పరిశ్రమ కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలు ఎక్కువగా ఉండటంతో వ్యాపార వాణిజ్య కూడల్లుగా ప్రసిద్ధి చెందుతున్నాయన్నారు. ఎన్ హెచ్ 65 రహదారిలోని తెలంగాణ రాష్ట్రం మందోళ్ళ గూడెం గ్రామం నుండి ప్రారంభమై ప్రధానంగా చౌటుప్పల్, చిట్యాల, నార్కెట్ పల్లి, నకిరేకల్, సూర్యారావుపేట, కోదాడ మీదుగా నందిగామ, కీసర, పరిటాల, మూలపాడు, ఇబ్రహీంపట్నం నుండి గుంటుపల్లి విలేజ్ వరకు 266 కిలోమీటర్లను ఆరు లైన్ల రహదారిగా విస్తరించనున్నారన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే గుర్తించిన ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్స్ వద్ద విస్తరణలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట మేజర్, మైనర్, వంతెనలు, అండర్ పాస్ లు, రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలు టోల్ ప్లాజాలు, బస్ బే, ట్రక్ లేబైలు తదితర నిర్మాణాలలో సంబంధిత శాఖలను ముందుగా సంప్రదించి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇబ్రహీంపట్నం నుండి గొల్లపూడి వరకు హెవీ ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని విస్తరణ ఉండాలన్నారు. బెంజ్ సర్కిల్ నుండి ఆటోనగర్ వరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరు రహదారులపై ప్రవహించడాన్ని తక్షణమే పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఏ ఐ అధికారులను పార్లమెంట్ సభ్యులు ఆదేశించారు. నోవాటెల్ హోటల్ వద్ద సర్వీస్ రోడ్డుకు అలైన్మెంట్ పూర్తయిందని, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఆరు లైన్ల రహదారి విస్తరణలో సంబంధిత శాఖల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీపీఆర్ రూపొందించడం జరిగిందన్నారు. శాఖల సమన్వయంతో విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. విస్తరణకు అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, డిసిపి ట్రాఫిక్ ఎం. కృష్ణమూర్తి నాయుడు. యన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.విద్యాసాగర్, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ,ఆర్ అండ్ బి ఎస్‌ఈ జీబీ భాస్కరరావు, సంబంధిత మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

## ఏ పి సి పి డి సి యల్ వారు తొర్రగుడిపాడు సబ్ స్టేషన్ వర్క్ జరుగుతున్న కారణంగా రేపు కరెంటు ఉండదు.

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
ది.14/6/25 అనగా "శనివారం" ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 01:00%జూఎ% గంటల వరకు 33/11%ఎజ%. తొర్రగుడిపాడు సబ్ స్టేషన్ మరమ్మత్తులు (మెయిం టినెస్) వర్క్ జరుగుతున్న కారణంగా 33/11%ఎజ% తొర్రగుడిపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పల్లగిరి, సోమవారం, రుద్రవరం, గోళ్ళమూడి, రాఘవాపురం, మాగల్లు, కొండూరు, రామిరెడ్డిల్లి, దాములూరు, కొణతమాత్మకూరు, జొన్నలగడ్డ. గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపివేయటం జరుగుతుందని తెలియపరచిన ఏ ఇ/ఓ పూర్ణచంద్ర రావు.

## సచివాలయాల్లో తల్లికి వందనం జాబితాల ప్రదర్శన

### - ఈ నెల 20వ తేదీ వరకు అభ్యంతరాలు, అర్జీల స్వీకరణ

### - అర్హులైన ప్రతిఒక్కరికీ పథకం ద్వారా లబ్ధి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో తల్లికి వందనం పథకానికి 2,13,846 మంది విద్యార్థులు, 1,41,999 మంది తల్లులు అర్హత సాధించారని.. అర్హులతోపాటు అనర్హుల జాబితాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని.. ఈ నెల 20వ తేదీ వరకు అభ్యంతరాలు, అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.
ఈ నెల 21 నుంచి 28వ తేదీ వరకు అర్జీలను పరిశీలించి, అనుబంధ అర్హుల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ నెల 30వ తేదీన పథకానికి అర్హులైన మొదటి తరగతి, జూనియర్ ఇంటర్ విద్యార్థుల జాబితాలను సచివాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కొత్తగా అర్హత సాధించిన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జులై 5న నిధులు జమవుతాయని వివరించారు. విద్యుత్ వినియోగం, రైస్ కార్డు, కుటుంబ ఆదాయం, కుటుంబానికి ఉన్న భూమి, ఫోర్ వీలర్, మునిసిపల్ ప్రాపర్టీ, ప్రభుత్వ ఉద్యోగి/పెన్షనర్, ఆదాయ పన్ను చెల్లింపు పరామితుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని వివరించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ చివరి మైలు లబ్ధిదారునికి పథకం ద్వారా లబ్ధి జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.




# బెజవాడలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం రెడీ

విజయవాడ, జూన్ 13 రాష్ట్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు సర్వం సిద్ధమైంది. విజయవాడలోని పోలీసు కంట్రోల్ రూం వద్ద నూతనంగా నిర్మించిన స్టాలిన్ సెంట్రల్ భవనంలో ఏర్పాటు చేసిన ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాన్ని ఈ నెల 16న ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ టి రబిశంకర్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలో మొత్తం 19 రాష్ట్రాల్లో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. కొత్తగా 20వ ప్రాంతీయ కార్యాలయం విజయవాడ స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్‌లో కొలువుదీరనుంది. ఇప్పటికే ఈ భవనంలో ఆడిట్ జనరల్ కార్యాలయం ఉంది.

# నవోదయం తో నాటుసారా రహిత జిల్లా లక్ష్యం

### నాటుసారాను సమాజం నుంచి దూరం చేయడంలో సమిష్టి భాగస్వామ్యం అవసరం

### లినవోదయం 2.0 ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు.... జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ప్రతినిధి, జూన్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాను నాటుసారా రహితంగా తీర్చిదిద్దేందుకు సమష్టి భాగస్వామ్యంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.తిరువూరు మండలం వేమిరెడ్డిపల్లి తండాలో శుక్రవారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన నవోదయం 2.0 కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ నవోదయం సత్ఫలితాలు ఇచ్చిందని, ఇదే స్ఫూర్తితో పూర్తి నిర్మూలన లక్ష్యంగా నవోదయం 2.0ను ప్రారంభించినట్లు వివరించారు. గుర్తించిన ప్రతి గ్రామంలోనూ, మండలంలోనూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాస్థాయి కమిటీ కూడా సేవలందిస్తుందన్నారు. కమిటీల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాటు సారా వ్యాపారం చేసే వారిపై చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. జీవనోపాధి కోసం నాటుసారా కాస్తున్న వారిని గుర్తించి.. వారికి అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు దిశగా నడిపించడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేయూతనందించనున్నట్లు తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకువస్తామన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల పరిధిలో 26 గ్రామాలను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఎక్కడా నాటుసారాను తయారు చేయడం లేదా విక్రయించే కార్యకలాపాలు లేకుండా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో కృషిచేస్తున్నట్లు అన్నారు. శాశ్వత అంధత్వం,కిడ్నీ వ్యాధులకు నాటుసారా కారణమని ఈ నేపథ్యంలో ఎక్కడా నాటుసారా ఆనవాళ్లు కనపడకుండా అందరూ సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.
కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్.శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పంతంగి విజయ కుమారి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టిన ఇజ్రాయెల్

## మొదటి రోజు దాడుల్లోనే ఇరాన్ ఉన్నత సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

**అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు**
**ఇరాన్ ఆర్మీ చీఫ్ సహా పలువురు కీలక సైనికాధికారుల మృతి**
**ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు కూడా హతం**
**ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై విమాన సర్వీసుల దారి మళ్లింపు**
**తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక**



మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇజ్రాయెల్ చేపట్టిన 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో జరిపిన భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు అత్యున్నత సైనికాధికారులు, కీలక అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య వైరం తారాస్థాయికి చేరింది.

'ఆపరేషన్ రైజింగ్ లయన్' వివరాలు
శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇరాన్ వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపై దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఇరాన్ ప్రధాన యురేనియం శుద్ధి కేంద్రమైన నతాన్జ్‌లో పలు భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా వర్గాలు, ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రతీకార దాడులు జరగవచ్చనే ఆందోళనతో ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించి, తమ సైనిక బలగాలను మోహరించింది.

మృతి చెందిన ఇరాన్ ఉన్నతాధికారులు
ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్-ఇన్-చీఫ్ జనరల్ హొస్సేన్ సలామీ మరణించారు. 2019లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ చేత నియమితుడైన సలామీ, టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.
ఈ దాడుల్లో మరణించిన వారిలో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బఘేరి కూడా ఉన్నారు. సైనిక అధికార క్రమంలో సుప్రీం లీడర్ తర్వాత బఘేరి రెండవ స్థానంలో ఉండేవారు. మరో కీలక వ్యక్తి, ఖతమ్ అల్-అన్బియా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి నేతృత్వం వహిస్తున్న జనరల్ ఘోలం అలీ రషీద్ కూడా ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం. సుప్రీం లీడర్ సలహాదారు, ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ అలీ షమా?నీ ఈ దాడిలో తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ స్థానిక వార్తా సంస్థలు నివేదించాయి.

అణు శాస్త్రవేత్తల మరణం
ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు మరణించారు. వారిలో అబ్దొల్‌హమీద్ మినౌచెహ్ర్, అహ్మద్‌రెజా జోల్ఫాఘరీ, అమీర్‌హొస్సేన్ ఫెక్హీ, మొతాలెబ్లిజాదే, మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, ఫెరీడౌన్ అబ్బాసీ ఉన్నారు.

వేల కిలోమీటర్ల ఆవల నుంచి గురితప్పకుండా...!
వేల కిలోమీటర్ల ఆవల నుంచి కూడా ఇజ్రాయెల్ గురితప్పకుండా లక్ష్యాలను ఛేదించిన తీరు అచ్చెరువొందిస్తోంది. అపార్ట్ మెంట్లలో నివసిస్తున్న సైనికాధికారులు, సైంటిస్టులను అత్యంత కచ్చితత్వంతో హతమార్చినట్టు తెలుస్తోంది. అదే అపార్ట్ మెంట్లలో సాధారణ పౌరులు కూడా ఉంటున్నప్పటికీ, వారికి ఎలాంటి హాని జరగకుండా, టార్గెట్లను ఫినిష్ చేయడం ఇజ్రాయెల్ డిఫెన్స్ టెక్నాలజీకి అద్దం పడుతోంది. ఈ మేరకు కొన్ని ఫొటోలు ఇంటర్నెట్లో వైరల్ అవుతున్నాయి.

ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ పరిణామాలు
ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్ దుర్మార్గమైన, రక్తపాత చర్యలకు పాల్పడిందని, ఇరాన్‌పై జరిగిన ఈ నేరానికి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.
ఈ దాడుల నేపథ్యంలో తక్షణ అంతర్జాతీయ స్పందనలు వెల్లువెత్తాయి. పలు విమానయాన సంస్థలు ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, జోర్డాన్ గగనతలాలపై విమాన సర్వీసులను దారి మళ్లించాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది, భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.